# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :56 శుక్రవారం 21-11-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# కొండెక్కిన కోడిగుడ్డు..

## వంద రూపాయలకు చేరువలో ధర...



సాధారణంగా సామాన్యులకు చౌకగా దొరికే కోడిగుడ్ల ధరలు ఇప్పుడు ఆకాశన్ని అంటుతున్నాయి. కార్తీక మాసంలో మాంసం ధరలు తగ్గితే, గుడ్ల ధర మాత్రం భారీగా పెరిగింది. డజను గుడ్ల ధర ఏకంగా 98 రూపాయలకు చేరింది. మొంథా తుఫాను ప్రభావం, సరఫరా తగ్గడం వల్లనే కోడిగుడ్ల ధర భారీగా పెరిగిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కూరగాయల ధరలతో పాటు కోడిగుడ్ల ధరలు కూడా ఇంత భారీగా పెరగడం సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆ వివరాలు.. సాధారణంగా మన దగ్గర కూరగాయల ధరలు కొండెక్కుతుంటాయి. అలానే చికెన్, మటన్ ధరలు కూడా కొన్ని సమయాల్లో భారీగా పెరుగుతుంటాయి. అయితే ఎప్పుడు స్థిరంగా.. సామాన్యులకు అందుబాటులో ఉండేది కేవలం కోడి గుడ్డు మాత్రమే. మహా అయితే 6, 7 రూపాయలు ఉంటుంది. అందుకే వందల రూపాయలు పెట్టి మాంసాహారం కొనలేని స్థితిలో కోడి గుడ్డు కూర చేసుకుని కడుపు నింపుకుంటారు. అయితే ఇదంతా నిన్నటి మాట. ఇన్నాళ్లు సామాన్యులకు అందుబాటులో ఉన్న కోడిగుడ్డు.. ధర అమాంతం పెరిగి కొండెక్కి కూర్చుంది. డజన్ గుడ్ల ధర వంద రూపాయలకు చేరువలో ఉండి.. సామాన్యాలుకు భారీ షాక్ ఇచ్చింది.. అది కూడా కార్తీక మాసంలో.. వాస్తవానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో శ్రావణం, కార్తీక మాసాల్లో చాలా మంది మాంసాహారం తినరు. దీంతో మాంసం, గుడ్ల ధరలు దిగి వచ్చి.. కూరగాయల ధరలు పెరుగుతుంటాయి. ప్రస్తుతం కార్తీక మాసం నడుస్తోంది. మరో రెండు రోజుల్లో అనగా గురువారం నాడు ఇది ముగుస్తుంది. అయితే కార్తీక మాసంలో కూరగాయల ధరలు భారీగా పెరగాల్సింది పోయి.. అందుకు భిన్నంగా కోడి గుడ్ల రేట్లు ఒక్కసారి పెరిగిపోయాయి. డజన్ గుడ్ల రేటు 98 రూపాయలకు చేరుకుంది. మరి కోడిగుడ్ల ధర ఎందుకు ఇంత భారీగా పెరిగింది అంటే.. తాజాగా వచ్చిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్ అంటున్నారు మార్కెట్ నిపుణులు. వాస్తవంగా వర్షాకాలం ప్రారంభం కాగానే కూరగాయలు ధరలు పెరుగుతాయి. మరీ ముఖ్యంగా టమాటా, ఉల్లిపాయ ధరలు భారీగా పెరుగుతాయి. అయితే ఈసారి మాత్రం శీతాకాలంలో కూడా టమాటా ధర భారీగా ఉంది. బహిరంగ మార్కెట్‌లో కేజీ టమాటా రూ.50 పలుకుతుంది. చాలా వరకు కూరగాయల ధరలు కేజీ రూ.100కు చేరుకున్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి కోడిగుడ్లు చేరాయి. డజను గుడ్ల ధర 98 రూపాయలకు చేరుకుంది. దీంతో జనాలు గుడ్లు తినాలన్నా ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. గతంలో కిలో చికెన్ 240-260 రూపాయలు ఉంది. అయితే కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఈ ధర దిగి వచ్చింది. కిలో మీద 20 నుంచి 40 రూపాయల వరకు తగ్గించారు. అయితే మాంసం ధరలు తగ్గితే గుడ్డు రేటు మాత్రం పెరిగింది. దీంతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు మాత్రం డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడం వల్లే కోడిగుడ్ల రేట్లు పెరిగాయని చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో.. జనాలు ఇబ్బంది పడుతున్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదని



రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదని జిల్లా ఎస్పీ డి. జానకి సూచనలు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి రైతులకు కీలక సూచనలు జారీ చేశారు. రోడ్లపై ధాన్యం మా-రపోసి ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా, ధాన్యంపై నల్లని కవర్లు కప్పడం వాటిపై రాళ్ళని పెట్టడం వల్ల రాత్రి వేళల్లో వాహనదారులు ముందున్న అడ్డంకి గుర్తించలేక, భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ఎస్పీ మాట్లాడుతూ.. "జిల్లాలో అనేక రహదారులు వ్యవసాయ క్షేత్రాలకు ఆనుకుని ఉండటం వల్ల కొందరు రైతులు రోడ్లపైనే ధాన్యం ఆరబెడుతున్నారు. ఇది రోడ్డు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు తెస్తోంది. దయచేసి రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా గ్రామాల్లో ఉన్న ఆరబెట్టే యార్డులు, ఖాళీ ప్రదేశాలు వినియోగించాలి. ప్రజల భద్రత అందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పోలీసు శాఖ గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు సూచనలు అందజేస్తోంది. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ద్వారా జరిగే ప్రమాదాల బాధ్యత రైతులపైనే నమోదవుతుందని కూడా ఎస్పీ తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు, రైతులకు విజ్ఞప్తి చేశారు.

# పుస్తకాలు చదివితేనే, విజ్ఞానం...



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.హదస రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని నిత్యజీవితంలో పుస్తకాలను ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో వివిధ రకాల అకాడమిక్, సాహిత్య, కాంపిటీటివ్ పుస్తకాలను విద్యార్థులకు ప్రదర్శనలో అందుబాటులో ఉంచామని కళాశాల గ్రంథ పాలకులు మాతంగి. యాకోబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిర్మలా కుమారి సైదిరెడ్డి శ్రీలత మహమ్మద్ రఫీ బాలరాజు యాదమ్మ సురేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.


# వ్యాస రచన పోటీలలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ

**జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించిన విద్యార్థి.**

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలో గల సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థి కె. గౌరీశ్రీ మంచి ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ యువత మంచి భవిష్యత్తు కోసం ప్రస్తుతం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో అధిక సంఖ్యలో కాలేజ్ విద్యార్థులు పాల్గొనగా తమ కాలేజ్ విద్యార్థి జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కాలేజ్ లో జరిగిన కార్యక్రమం లో గౌరీశ్రీ ను చైర్మన్ రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు, ప్రిన్సిపాల్ జీ వీ, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్, క్యాంపస్ ఇంచార్జ్ మౌనిక లతో పాటు పలువురు లెక్చరర్లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.



# ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం...




బాలల దినోత్సవ సంస్కృతిక కార్యక్రమాలలో అందర్నీ ఆకట్టుకున్న శంభో శివ శంభో కూచిపూడి నృత్యం... నృత్యం ప్రదర్శించిన కూచిపూడి విద్యార్థిని ఆరాధ్య ను అభినందించిన ప్రముఖులు...నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గురువారం నాడు బాలల దినోత్సవం నవంబర్ 20 న ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి విద్యార్థిని ఆరాధ్య సోలో డాన్స్ శంభో శివ శంభో అనే అంశంపై ప్రదర్శించింది. డాన్స్ తో పాటు ప్రాపర్టీస్ బిందె గురువులలో మంటలు త్రిశూలం వంటి వాటిని ఉపయోగించి అందర్నీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించింది. డాన్స్ ఒకటే సాహసం అలాంటిది ఇన్ని ప్రాపర్టీస్ వాడి అందరిని ఆకట్టుకునే విధంగా ప్రదర్శించిన చిన్నారిని ఆరాధ్యను ప్రోగ్రాం ఆర్గనైజేషన్ చేసిన పెద్దలు అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఒక్కసారిగా కరద్వారా ధ్వనులతో చప్పట్లతో అమ్మాయినీ అభినందిస్తూ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని ఆరాధ్య ను తల్లిదండ్రులను విద్యార్థిని అభినందించారు.ఇలాంటి సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ఇదే కాక మరెన్నో కార్యక్రమాలు చేసే విధంగా చిన్నారిని ఆరాధ్యను తీర్చిదిద్దేయాలని ఇలాంటి టాలెంట్ ఉన్న ధైర్యమున్న మంచి డాన్సర్ మన జిల్లా మన కల్వకుర్తిలో ఉండడం చాలా గర్వకారంగా ఉందని పలువురు విద్యార్థిని ఆరాధ్యను అభినందించారు.

# 75 వ పుట్టినరోజు వేడుకలు.





ఘనంగా ఎర్నేని వెంకటరత్నం బాబు 75 వ పుట్టినరోజు వేడుకలు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్20 ( గురునాథం జిల్లా బ్యూరో) :- కోదాడ మాజీ సర్పంచ్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు 75 వ పుట్టిన రోజు వేడుకలను కోదాడ పట్టణంలోని అయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అయన అభిమానులు వెంకటరత్నం బాబును శాలువాల తో సన్మానించి వారి సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నా పుట్టిన రోజుకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ లు నలజాల శ్రీనివాసరావు,నంబూరి సూర్యం, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్,ఖాజా,కర్రి శివ సుబ్బారావు, నేమ్మాది దేవమణి ప్రకాష్, కారింగుల అంజన్న గౌడ్, పిల్లుట్ల శ్రీనివాస్,గంధం పాండు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, మల్లెల బ్రహ్మయ్య, మందలపు శేషు, అల్తాఫ్ హుస్సేన్, బాయ్ జాన్, రావేళ్ళ కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్, లైటింగ్ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్ తదితరులు మరియు కార్యకర్తలు నాయకులు పెద్దలు మరియు యువకులు మరియు మహిళ అభిమానులు పాల్గొన్నారు.

# ప్యూర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం...

- జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో... కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆఫ్ ప్యూర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.
- విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించిన...
- జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్...









క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: - రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆఫ్ ప్యూర్ వాటర్ ప్లాంట్ విద్యార్థిని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవలనే గ్రామ అభివృద్ధి కోసం చుట్టుపక్కల తండా గ్రామ ప్రజల సౌకర్యార్థ నిమిత్తం రోడ్లు వేయడం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం. పురాతన గుడులను నూతనంగా నిర్మించడం. సైబర్ నేరాల పట్ల మరియు ప్రమాదాల నివారణ కోసం భారీ గేట్లను ఏర్పాటు చేయడం. ఊరికి నలుమూలల సూచిక గ్రామ బోర్డులు ఏర్పాటు చేయడం. గ్రామ లో మరియు చుట్టుపక్కల ఎవరు చనిపోయిన వారికి జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 తన వంతుగా సహాయం చేయడం. ఇలా ఒకటా రెండా ఆయన చేసే కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. అందులో భాగంగానే ఇటీవల ఎంబిబిఎస్ సీట్ సాధించిన కలకొండ గ్రామానికి చెందిన అమ్మాయికి ఆర్థిక సాయం చేయడంతో పాటు ఆమెకు అండగా సపోర్ట్ గా ఉంటాను అని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో సైతం మెరుగైన బహుమతులు సాధించిన సందర్భంగా వారికి బహుమతులతో పాటు బుక్స్ ప్లేట్స్ సంబంధిత మెటీరియల్ కూడా వారికి అందించిన వెంకటయ్య గౌడ్. పోలీసు రంగంలో కూడా తనవంతుగా తమ గ్రామ యువకులు రాణించాలని వారికి సైతం సపోర్ట్ చేస్తూ వారికి క్రీడల్లోనూ సంబంధిత మెటీరియల్. కోసం తన వంతుగా సహాయం చేస్తూ ఆ గ్రామానికి ఆదర్శంగా ఉండడం. ఇటీవల కూడా వృద్ధులకు వికలాంగులకు చిన్న పిల్లలకు మహిళలకు చదువు కోసం హాస్పిటల్ కోసం వెళ్లడానికి రోడ్లు ఇరువైపులా ముండ్ల పొదలను తొలగించి రోడ్లను వేయించడం. బస్సు కోసం కూడా సిపి సివి సజ్జనార్ ని కూడా కలవడం జరిగిందని ఒక పట్టణంలో తెలిపారు. సీసీ కెమెరాల విషయంలో కూడా జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నటువంటి వెంకటయ్య గౌడ్ తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డిని కూడా కలవడం జరిగింది. కలిసిన సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించిన తెలంగాణ డిజిపి అని తెలిపారు. ఎవరి సపోర్టు లేకుండా ఏ రాజకీయ బలం లేకుండా తన వంతుగా స్వచ్ఛందంగా తన కూతురి పేరుతో ఏర్పాటు చేసినటువంటి జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రజలనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలను సైతం ప్రస్తుతం జిల్లాను సైతం రాష్ట్రంలో సైతం తనదైన శైలిలో ముద్ర చాటుకున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్ అని గ్రామస్తులు చెబుతున్నారు. ఏది అయినా తన ఒక రైతు తన పండించిన పంటను నమ్ముకుని వచ్చిన దాంట్లో ప్రజల కోసం గ్రామం కోసం మంచి కోసం ఎల్లవేళలా పనిచేస్తున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. అందులో భాగంగానే కలకొండ గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం చేయడం జరిగిందని విద్యార్థినీ విద్యార్థులు కోసం మంచి ఆరోగ్యం కోసం నీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఇటీవల. కలకొండ గ్రామంలో మంచానపడ్డ అనారోగ్యంతో బాధపడుతున్న డొంకి చంద్రయ్య. నరకంటి లక్ష్మయ్య. డొంకి బక్కయ్య. కావాలి దుర్గయ్య. వీరిని పరామర్శించి వారికి నిత్యవసరాలు అందిస్తూ తన వంతుగా ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్. కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ఆఫ్ సంబంధిత మేనేజర్ పురుషోత్తం. శ్రీనివాస్ రావు. రామ్ రెడ్డి. పీఠం రాజు( దాత), రమేష్. రహీం. లక్ష్మణ్ నాయక్. బూరెల సాయి. ఎండి జాంగిర్. డొంకి సాయిలు. తాండ్ర చెన్నయ్య. చింతపల్లి నరసింహ. నాయిని నాగేష్. తాండ్ర మల్లేష్. బూరెల రమేష్. చింతపల్లి మల్లేష్. సముద్రాల వెంకటయ్య. బచ్చమోన్ మల్లేష్. కావలి యాదయ్య. ఎడ్డమోను రామస్వామి. గోరంట్ల పెద్ద పర్వతాలు .గోరెట్ల వెంకటయ్య. నాగిళ్ల మాసయ్య.గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..

సిద్దిపేట జిల్లా పరిధిలోని జక్కాపూర్ శివారులో రాంగ్‌రూట్‌లో అతివేగంతో వచ్చిన ఒక కారు, బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భర్త జడల తిరుపతి అక్కడికక్కడే మరణించగా.. భార్య రజిత తీవ్రంగా గాయపడింది. ఈ భయంకరమైన దృశ్యాలు వెనుక కారు డ్యాష్‌క్యామ్‌లో రికార్డ్ అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి.. కారు డ్రైవర్‌పై దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా జరిగిన ఈ ప్రమాదం రోడ్డు భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. రాంగ్‌రూట్‌లో నిర్లక్ష్యంగా.. అతివేగంతో దూసుకొచ్చిన కారు కారణంగా సిద్దిపేట జిల్లాలోని నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామ శివారు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తల్లో భర్త అక్కడికక్కడే మరణించగా, భార్య తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సిరిసిల్ల జిల్లా, తంగేళ్లపల్లి మండలం, మండేపల్లి గ్రామానికి చెందిన జడల తిరుపతి, జడల రజిత అనే దంపతులు సిద్దిపేటలో బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యేందుకు బైక్‌పై ప్రయాణిస్తున్నారు. వారు జక్కాపూర్ గ్రామ శివారులోకి రాగానే.. రాంగ్‌రూట్‌లో అతివేగంగా వస్తున్న ఒక కారు అకస్మాత్తుగా వారి బైక్‌ను ఢీకొట్టింది. ఆ ధాటికి బైక్ గాల్లోకి ఎగిరి పడిపోయింది. ఈ ప్రమాదం జరిగిన దృశ్యాలు వెనకాల వస్తున్న మరో కారు డ్యాష్ బోర్డ్ కెమెరాలో పూర్తిగా రికార్డు అయ్యాయి. ఈ దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే వాహనదారులు స్పందించి, తీవ్రంగా గాయపడిన రజితను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. తిరుపతి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి.. కారు డ్రైవర్‌పై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారు అతివేగమే, రాంగ్‌రూట్ డ్రైవింగే ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ట్రాఫిక్ పోలీసులు ఎంతగా హెచ్చరించినాజ.. భారీ జరిమానాలు విధిస్తున్నా.. వాహనదారుల్లో మార్పు రావడం లేదు. కొద్దిపాటి సమయం ఆదా చేసుకోవాలనే తొందరపాటుతో.. తమ ప్రాణాలనే కాదు, ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం కేవలం ప్రమాదానికే కాదు, కోలుకోలేని ప్రాణ నష్టానికి కారణమవుతుంది. ఈ సంఘటన నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు ఒక చేదు ఉదాహరణగా నిలిచింది. కారు డ్రైవర్ చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.





# కొత్త సిటీలో వారికి ఉచిత స్థలం..

తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల మధ్య స్నేహబంధాన్ని బలోపేతం చేస్తూ, హైదరాబాద్‌లో 'నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రం' ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సాంస్కృతిక, కళలు, సాంకేతికత రంగాల్లో సహకారం కోసం ఈ కేంద్రం ఒక వారధిగా నిలుస్తుంది. 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తితో ఈ చొరవ దేశ సమగ్రతకు దోహదపడుతుంది. తెలంగాణ రాష్ట్రం దేశ సమగ్రతకు, సాంస్కృతిక ఐక్యతకు దిశానిర్దేశం చేస్తూ.. ఈశాన్య రాష్ట్రాలతో స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు కీలక ముందడుగు వేసింది. ఈ క్రమంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక చరిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించారు. హైదరాబాద్‌లోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో తొలిసారిగా 'నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రం' ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల మధ్య సాంస్కృతిక, కళలు, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల వంటి అంశాల్లో నిరంతర సహకారం, పరస్పర అవగాహన కోసం హైదరాబాద్ వేదికగా తెలంగాణ.. నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ సంస్కృతుల సంగమం.. సమృద్ధికి సోపానం పేరుతో ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్ సతీమణి శ్రీమతి సుధా దేవ్ వర్మ , త్రిపుర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనా రెడ్డి ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... ప్రతి ఈశాన్య రాష్ట్రం తమ సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో మొట్టమొదటి "నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని" ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసేందుకు గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ నాయకత్వం వహించాలని ఆయన ప్రత్యేకంగా కోరారు. ఈ అనుబంధ కేంద్రం.. అస్సాం, అరుణాచల్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్‌లో ఒక సాంస్కృతిక వారధిగా పని చేస్తుంది. ఈ భవన సముదాయాలు ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులకు, వృత్తి నిపుణులకు అవసరమైన హాస్టల్ సౌకర్యాలను, రుచికరమైన ఆహారాన్ని అందిస్తాయి. అంతేకాకుండా.. ఆయా రాష్ట్రాల కళలు, చేతి వృత్తులు, సంస్కృతుల ప్రదర్శనలకు, మార్కెటింగ్ కోసం ఇక్కడ ప్రత్యేక వేదికలు అందుబాటులో ఉంటాయి. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక విభాగాలు, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల రంగాలలో నిరంతర సహకారం కోసం ఇది ఒక బలమైన వేదికగా రూపుదిద్దుకుంటుంది. ఇది 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' అనే నినాదాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కార్యాచరణలో చూపే మహత్తర ప్రణాళిక. కేంద్ర ప్రభుత్వ ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖతో పాటు 8 రాష్ట్రాలతో కలిసి సమిష్టిగా పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా, తెలంగాణకు చెందిన ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా పనిచేయడం ఈ రెండు ప్రాంతాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, స్టార్టప్ వంటి రంగాలలో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారింది. ప్రపంచ దేశాలు పెట్టుబడుల కోసం 'చైనా ప్లస్ వన్' వ్యూహాన్ని అనుసరిస్తున్న తరుణంలో.. తెలంగాణను అంతర్జాతీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రణాళికల్లో ఈశాన్య రాష్ట్రాల ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ఇక్కడ స్థిరపడిన వేలాది మంది ఈశాన్య రాష్ట్రాల ప్రజలు, ముఖ్యంగా ఐటీ, హాస్పిటాలిటీ వంటి కీలక రంగాలలో విజయవంతంగా రాణిస్తూ.. తెలంగాణ సమాజంతో కలిసిపోయి అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు తెలంగాణ రెండో ఇల్లు లాంటిదని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళికలతో డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ - 2047 గ్లోబల్ సమ్మిట్'కు గవర్నర్ నుంచి సంపూర్ణ సహకారాన్ని ముఖ్యమంత్రి కోరారు. ఈ ఉత్సవాల వేదికగా 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' లక్ష్యాలను దేశంలోని ప్రతి ప్రాంతానికి, ప్రపంచం నలుమూలలకు తీసుకువెళ్లడంలో 'నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్' ప్రతినిధులు సహాయం చేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ ఉత్సవాల్లో మంత్రులు జూపల్లి కృష్ణా రావు , పొన్నం ప్రభాకర్ , ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో పాటు ఈశాన్య రాష్ట్రాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరై, ఈశాన్య రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలను తిలకించారు.

# వాట్సాప్‌కు అమెజాన్ పేరుతో లింక్..

- వాట్సాప్‌కు అమెజాన్ లింక్
- క్లిక్ చేసి టాస్కులు పూర్తి చేసిన వ్యక్తి
- రూ.6 లక్షలు హుష్ కాకి




నిజామాబాద్ జిల్లాలో వాట్సాప్ లింక్ ద్వారా ఆన్‌లైన్ మోసానికి గురైన వ్యక్తి రూ.6 లక్షలకు పైగా కోల్పోయాడు. చిన్న టాస్క్‌లు పూర్తి చేసి డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో మోసగాళ్ల వలలో పడి చివరికి డబ్బులు కోల్పోయాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలిపే మరో ఘటన నిజామాబాద్ జిల్లా బీబీపేటలో వెలుగు చూసింది. వాట్సాప్‌లో వచ్చిన లింకును ఓపెన్ చేసి వాటి ద్వారా అడిగిన టాస్క్‌లను పూర్తి చేసి ఓ వ్యక్తి రూ.6 లక్షలకు పైగా పోగొట్టుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాధితుడి వాట్సాప్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి అమెజాన్ నుంచి వచ్చినట్టుగా ఒక లింక్ వచ్చింది. ఈ లింక్‌లో ఇచ్చిన చిన్న చిన్న టాస్క్‌లను ఆ వ్యక్తి పూర్తి చేశాడు. ప్రతి టాస్క్‌కు బదులుగా అతనికి అవతలి వైపు నుంచి రూ.50 చొప్పున డబ్బులు వచ్చాయి. దీంతో బాధితుడు మోసగాళ్లను నమ్మడం మొదలుపెట్టాడు. తదుపరి ట్రేడింగ్ కోసం టెలిగ్రామ్ డౌన్‌లోడ్ చేసుకోమని మోసగాళ్లు సూచించారు. బాధితుడు వెంటనే టెలిగ్రామ్ డౌన్‌లోడ్ చేసుకోగా.. అక్కడ మరొక నంబర్ నుంచి ట్రేడింగ్ డేటాషీట్ పంపారు. వారు పంపిన యూపీఐ నంబర్‌కు బాధితుడు మొదట రూ.7,500 పంపించాడు. దీనికి బదులుగా అతనికి రూ.10 వేలు తిరిగి వచ్చింది. దీంతో అతనికి లాభం వస్తుందనే నమ్మకం మరింత బలపడింది. ఆ తర్వాత మరొక పేరుతో టాస్క్‌లు పూర్తి చేయాలని లింక్ రావడంతో.. బాధితుడు మొదట రూ.30 వేలు చెల్లించాడు. టాస్క్ పూర్తవగానే.. తన యాప్ ప్రొఫైల్‌లో రూ.30 వేలు జమ అయినట్లు కనిపించింది. దీంతో మరింత లాభం పొందాలనే ఆశతో మోసగాళ్లు చెప్పిన అకౌంట్‌కు ఏకంగా రూ.1.60 లక్షలు పంపించాడు. దీనికి ప్రతిగా.. అతని అకౌంట్‌లో రూ.3 లక్షలు లాభం వచ్చినట్లు యాప్‌లో చూపించింది. ఈ డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి మోసగాళ్లు ఒక లింక్ పంపగా.. దానిని ఓపెన్ చేసి బాధితుడు తన బ్యాంకు ఖాతా వివరాలను జత చేశాడు. డబ్బులు విత్‌డ్రా చేసే సమయంలో.. అకౌంట్ నంబర్ తప్పుగా జతచేశారంటూ అతని డబ్బును ఫ్రీజ్ చేశారు. వాటిని తిరిగి తీసుకోవాలంటే రూ.1.79 లక్షలను వారు చెప్పిన అకౌంట్‌కు పంపమని కోరారు. బాధితుడు ఆ డబ్బులు కూడా పంపగా.. అతని ప్రొఫైల్ అమౌంట్ రూ.5.49 లక్షలకు చేరినట్లు చూపించింది. అయితే.. ఈ మొత్తాన్నిడ్రా చేయాలంటే అతని క్రెడిట్ స్కోర్ పడిపోయిందని.. అది పెరగాలంటే రూ.2.50 లక్షలు కట్టాలని డిమాండ్ చేశారు. బాధితుడు చివరికి ఆ డబ్బులు కూడా చెల్లించాడు. ఇలా మొత్తంగా రూ.6 లక్షలకు పైనే పోగొట్టుకున్నప్పటికీ.. అతనికి ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదు. దీంతో మోసపోయానని తెలుసుకుని బీబీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, ఆకర్షణీయమైన టాస్క్‌లు లేదా తక్కువ సమయంలో ఎక్కువ లాభం ఇస్తామనే ఆశ చూపే వాటి పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు, పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# కాంబో అదిరిందిగా!..



న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నాడు. ది ప్యారడైజ్‌తో పాటు మరో రెండు సినిమాలు లైన్లో ఉన్నాయి. అందులో ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రానున్న ప్రాజెక్ట్. కుబేర తరువాత నాని-శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో ఇది తొలి చిత్రం. ఈ సినిమాలో నాని సరసన సాయిపల్లవి నటించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇంతకు ముందు ఈ జంట మిడిల్ క్లాస్ అబ్బాయి, శ్యామ్ సింగరాయ్ చిత్రాల్లో కలిసి నటించి మంచి విజయాలు సాధించారు. ముచ్చటగా మూడోసారి నాని-సాయిపల్లవి జంట శేఖర్ కమ్ముల సినిమాలో కనిపించనుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ తొలినాళ్ల నుంచి ప్రేమకథలు, ఫ్యామిలీ స్టోరీలు చేస్తూ పక్కింటి కుర్రాడి ఇమేజ్ తెచ్చుకుని నేచురల్ స్టార్‌గా మారిపోయాడు నాని . ఆయన సినిమాల్లో లవ్, సెంటిమెంట్, ఫ్యామిలీ డ్రామా ఎక్కువగా ఉంటాయి. అయితే 'హిట్ 3'తో తనలోని మరోకోణాన్ని చూపిస్తూ ప్రేక్షకుల్ని భయపెట్టేశాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెలతో 'ది ప్యారడైజ్' చేస్తోన్న నాని అది కాకుండా మరో రెండు సినిమాలని లైనల్లో పెట్టాడు. అందులో ఒకటి శేఖర్ కమ్ముల తో చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే 'కుబేర'తో మంచి హిట్ అందుకున్న శేఖర్ కమ్ముల నానితో ఎలాంటి సబ్జెక్ట్ తీస్తాడోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది. పైగా వీరిద్దరి కాంబినేషన్లో వస్తోన్న తొలి సినిమా కావడంతో అప్పుడే అంచనాలు మొదలైపోయాయి. ఈ మూవీలో హీరోయిన్‌గా లేడీ పవ-ర్‌స్టార్ సాయిపల్లవి ని తీసుకోవాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఇదే నిజమైతే నాని సరసన సాయిపల్లవిని మరోసారి చూడబోతున్నారు ప్రేక్షకులు. గతంలో వీరిద్దరు కలిసి 'ఎంసీఏ', 'శ్యామ్ సింగరాయ్' చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలు విజయం సాధించడంతో ఈ జంట హిట్ పెయిర్‌గా ముద్రపడింది. ఇక శేఖర్ కమ్ములకి బాగా ఇష్టమైన హీరోయిన్ సాయిపల్లవి. వీరి కాంబినేషన్లో 'ఫిదా', 'లవ్‌స్టోరీ' చిత్రాలు వచ్చాయి. సాయిపల్లవి తొలి తెలుగు చిత్రమైన 'ఫిదా' ఆమెకు ఎంత మంచి పేరు తీసుకొచ్చిందో తెలిసిందే. తెలంగాణ యాసలో ఆమె పలికిన సంభాషణలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. అటు నానితో, ఇటు శేఖర్ కమ్ములతో సాయిపల్లవి ముచ్చటగా మూడోసారి నటించనుందన్న వార్త ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. మరి దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. సాయిపల్లవి తెలుగులో ఇటీవలే 'తండేల్'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. అక్కినేని నాగచైతన్యతో గతంలో 'లవ్‌స్టోరీ'లో నటించిన ఆమె 'తండేల్'లోనూ తన సరసన నటించిన మెప్పించింది. ఆమె నటన, డ్యాన్సులు సినిమా విజయానికి కారణమయ్యాయి. సాయిపల్లవి ప్రస్తుతం బాలీవుడ్ ' రామాయణ 'లో నటిస్తోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యష్ రావణాసురుడిగా నటిస్తున్నారు. సుమారు రూ.4వేల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం 2026, 2027 సంవత్సరాల్లో దీపావళికి విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. నమిత్ మల్హోత్ర నిర్మాణంలో నితేష్ తివారి తెరకెక్కించిన చిత్రం 'రామాయణ : ది ఇంట్రడక్షన్'కి సంబంధంచి క్యాస్టింగ్, క్రూ పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలైన హన్స్ జిమ్మర్, రెహమాన్ కలిసి సంగీతాన్ని అందిస్తున్నారు.

# పైరసీ చేయాలంటే వణికిపోవాలి



పైరసీ సమస్యపై తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైరసీని అరికట్టడానికి, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపడానికి ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు. ఐబొమ్మ రవి అరెస్టును ఛాలెంజ్‌గా తీసుకున్న ప్రభుత్వం, పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. పైరసీ కారణంగా వేల కోట్ల నష్టం జరుగుతున్న నేపథ్యంలో, ఈ చర్యలు సినీ పరిశ్రమకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంలో కీలకం కానున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పైరసీ సమస్యపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ముఖ్యంగా సినీ పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగిస్తున్న పైరసీని అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠిన కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. పైరసీని సమూలంగా అణచివేయడానికి ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. పైరసీ కారణంగా కేవలం సినీ పరిశ్రమకే కాక.. ఓటీటీ వేదికలకు, డిజిటల్ కంటెంట్ సృష్టికర్తలకు కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యను సైబర్ నేరాల కోణం నుంచి చూస్తున్నారు. పైరసీతో పాటు ఇతర సైబర్ నేరాల నియంత్రణపై కూడా సీఎం దృష్టి సారించారు. ఈ విషయంలో పోలీస్ శాఖకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవి అరెస్టును తెలంగాణ ప్రభుత్వం ఒక ఛాలెంజ్‌గా తీసుకుంది. ఈ అరెస్టును కేవలం ఒక వ్యక్తిపై చర్యగా కాకుండా.. పైరసీపై ఉక్కుపాదం మోపేందుకు నాంది పలికినట్లుగా ప్రభుత్వం భావిస్తోంది. పైరసీ, డిజిటల్ కంటెంట్ దొంగతనాన్ని పర్యవేక్షించడానికి, తక్షణ చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ విభాగం సైబర్ క్రైమ్ బ్యూరో ఆధ్వర్యంలో పనిచేసే అవకాశం ఉంది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పైరసీ అనేది దశాబ్దాలుగా పరిష్కారం కాని కీలక సమస్య. ఇది సినిమా విడుదలకు ముందే లేదా విడుదలైన కొద్ది గంటల్లోనే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చి బడ్జెట్‌ను, వసూళ్లను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫ్ఐసిసిఐ) అంచనాల ప్రకారం.. పైరసీ కారణంగా భారతీయ సినీ పరిశ్రమ ఏటా వేల కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూస్తోంది. ఈ నష్టం నిర్మాణ సంస్థలతో పాటు.. పంపిణీదారులు, థియేటర్ల యజమానులను కూడా ప్రభావితం చేస్తుంది. పైరసీ వల్ల చిత్రాల రాబడి తగ్గితే... కొత్త చిత్రాల నిర్మాణంలో అనిశ్చితి నెలకొని, వేలాది మంది కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ తాజా నిర్ణయం.. సినీ పరిశ్రమ వర్గాలలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. సాంకేతికతను ఉపయోగించి పైరసీ వెబ్‌సైట్లను నిరోధించడం, దోషులను కఠినంగా శిక్షించడంపై కొత్త వింగ్ దృష్టి సారించే అవకాశం ఉంది.

# రెండో టెస్టుకు టీమిండియా తుది జట్టు ఇదే..!



గువహటి వేదికగా నవంబర్ 22 నుంచి రెండో టెస్టు మ్యాచ్ జరగనుంది. తొలి టెస్టులో పరాజయం పాలైన భారత్.. రెండో టెస్టులో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా దూరం కాగా.. అతడి ప్లేసులో సాయి సుదర్శన్ తుది జట్టులోకి రావొచ్చు. ఇక అక్షర్ పటేల్ స్థానంలో.. నితీశ్ రెడ్డి ప్లేయింగ్ లెవెన్‌లోకి రావొచ్చు. సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో తొలి టెస్టులో అనూహ్యంగా పరాజయం పాలైన భారత్.. రెండో మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది. గువహటి వేదికగా శనివారం రెండో టెస్టు ప్రారంభం కానుంది. అయితే గాయం కారణంగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా రిషభ్ పంత్.. తొలిసారి బరిలోకి దిగనున్నాడు. అయితే గత మ్యాచ్‌తో పోలిస్తే.. ఈ మ్యాచ్‌కు భారత్ మార్పులతో బరిలోకి దిగనుంది. శుభ్‌మన్ గిల్ దూరమైన నేపథ్యంలో భారత జట్టులో మార్పులు అనివార్యమయ్యాయి. అతడి ప్లేసులో సాయి సుదర్శన్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. సుదర్శన్ మూడో ప్లేసులోబరిలోకి దిగనున్నాడు. ఓపెనర్లుగా యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగుతారు. ధ్రువ్ జురెల్ నాలుగో స్థానంలోకి బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రిషభ్ పంత్, రవీంద్ర జడేజా ఐదు, ఆరో ప్లేసులో బ్యాటింగ్‌కు వస్తారు. గత మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వాషింగ్టన్ సుందర్.. ఏడో ప్లేసులో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ మరో మార్పుతో ఆడే అవకాశం ఉంది. గత మ్యాచ్‌కు దూరమైన నితీశ్ కుమార్ రెడ్డి.. రెండో టెస్టులో ఆడే అవకాశం ఉంది. ఇప్పటికే బ్యాటింగ్‌లో ఆరుగురు ఎడమ చేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. సాయి సుదర్శన్ కూడా చేరితే ఆ సంఖ్య ఏడుకు పెరుగుతుంది. దీంతో అక్షర్ పటేల్ ప్లేసులో నితీశ్ రెడ్డి తుది జట్టులోకి రావొచ్చు. ఇక భారత గడ్డపై సౌతాఫ్రికా చివరిసారిగా 2000 సంవత్సరంలో టెస్ట్ సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే.. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై ప్రొటీస్ టీమ్.. సిరీస్ కైవసం చేసుకోనుంది.

**రెండో టెస్టుకు టీమిండియా తుది జట్టు అంచనా..**

యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్.

## ప్యూర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం...



చిరంజీవి నటించిన 'కొదమ సింహం' సినిమా 35 ఏళ్ల తర్వాత 4%ఖ%లో రీరిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా చిరు తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కౌబాయ్ సినిమాలంటే ఇష్టమని, మోహన్‌బాబు నటన, ప్రణ్ విలనిజం, ప్రభుదేవా కొరియోగ్రఫీ అన్నీ అద్భుతమని చెప్పారు. రామ్ చరణ్‌కు ఈ సినిమా అంటే ఎంత ఇష్టమో కూడా తెలిపారు. ఈ తరం ప్రేక్షకులు తప్పక ఎంజాయ్ చేస్తారని చిరు ఆశాభావం వ్యక్తం చేశారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన ' కొదమ సింహం ' సినిమా 35 ఏళ్ల తర్వాత మరోసారి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయింది. నవంబర్ 21న 4%ఖ% ఫార్మాట్ లో ఈ చిత్రాన్ని రీరిలీజ్ చేస్తున్నారు. చిరు సైతం ఈ సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడానికి తనవంటూ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన విడుదల చేసిన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. లేటెస్టుగా ఓ స్పెషల్ వీడియో ద్వారా చిరంజీవి ఈ మూవీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చిరంజీవి తన ఇంట్లో ఉన్న 'కొదమ సింహం' పోస్టర్ ని చూపిస్తూ.. "ఈ స్టిల్ ఎవరైనా గుర్తు పడతారు. చాలా పాపులర్ స్టిల్ అది. 1990లో ఈ చిత్రంలో యాక్ట్ చేశాను. సినిమాలో నా ఫేవరేట్ స్టిల్ ఇది. ఆ స్టిల్ నాకు బాగా నచ్చిందని నిర్మాతలు దాన్ని గిఫ్టుగా ఇచ్చారు. మా ఇంట్లో గోడ మీద ఇప్పటికీ ఉంది" అని చెప్పారు. "నాకు కౌబాయ్ సినిమాలు అంటే చాలా ఇష్టం. అలాంటి చిత్రాల్లో నటిస్తానని నేను ఎప్పుడూ ఊహించలేదు. అప్పటికి కృష్ణ గారు నటించిన 'మోసగాళ్లకు మోసగాడు' సినిమా పెద్ద హిట్ అయింది. అప్పట్లో అన్ని రికార్డ్స్ బ్రేక్ చేసింది. అలాంటి సినిమా మళ్లీ చేయడం సాహసమే అవుతుంది" "కౌబాయ్ కథతో మీతో ఒక వెరైటీ సినిమా చేయాలని ఉందంటూ నిర్మాత కైకాల నాగేశ్వరరావు, డైరెక్టర్ మురళీ మోహన్ రావును తీసుకొచ్చి కథ వినిపించారు. ఆ కథ నాకు బాగా నచ్చి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చా. అదే కొదమసింహంగా మీవె ముందుకు వచ్చింది. మామూలుగా కౌబాయ్ సినిమాల్లో హీరోలు గడ్డం తీసేస్తారు. హీరో అంటే క్లీన్ షేవ్ తోనే ఉండాలని కొందమంది పట్టుబట్టారు. నేను గడ్డం పెంచి నటించిన ఫస్ట్ సినిమా ఇది" "సినిమాలో మోహన్ బాబు నటించిన సుడిగాలి పాత్ర నాకు చాలా ఇష్టం. ఆయన చాలా బాగా నటించారు. వినోదంగా ఉంటూనే చాలా జుగుప్సగా అనిపించే క్యారక్టర్. అందులో విలనిజం, ఎంటర్టైన్మెంట్ రెండూ ఉంటాయి. మోహన్ బాబు తప్ప మరొకరు ఆ పాత్ర చేసి మెప్పించి ఒప్పించేవారు కాదు. అది ఆయన వల్లే సాధ్యమైంది. లెజెండరీ యాక్టర్ ప్రాణ్ ఈ సినిమాలో విలన్ గా చేశారు. ఆ మహానుభావుడితో కలిసి యాక్ట్ చేసే అదృష్టం నాకు కలిగింది. కైకాల సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, అన్నపూర్ణ, రాధ.. ఇలా చాలామందితో కలిసి నటించాను" "కొదమ సింహం'లో సాంగ్స్, ఫైట్స్, హార్స్ రైడింగ్స్.. అన్నీ హైలైట్ గా నిలిచాయి. రాజ్- కోటి సూపర్ డూపర్ సాంగ్స్ ఇచ్చారు. అందులో 'జపం జపం కొంగ జపం' అనే పాట నాకు చాలా ఇష్టం. ప్రభుదేవా చాలా చక్కటి కొరియోగ్రఫీ చేశాడు. నేను అతని స్టైల్ ని ఫాలో అయిపోయాను. ఓ పాటలో ఫ్లోర్ నుంచి గోడపైకి స్టెప్స్ వేస్తూ మళ్లీ కిందకి ఫ్లోర్ మీదకు వస్తాను. దాన్ని ఒక్క షాట్ లో చేశాం. ఎలా చేశారంటూ అప్పట్లో చాలామంది ఆశ్చర్యపోయారు. ఒక పెద్ద చక్రం మీద సెట్ వేసి, దానికి కెమెరా ఫిక్స్ చేసి షూట్ చేశాం. హాలీవుడ్ మూవీ 'ఇన్సెప్షన్'లో అలాంటి సీన్ ఉంటుంది. ఇప్పుడు మీరు చూసింది ఎన్నో ఏళ్ల క్రితమే మేము టెక్నాలజీ వాడి చేశాం"

## ఐబొమ్మ కోసం రంగంలోకి దిగిన 'కోడి కత్తి' లాయర్..

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో రూపొందుతున్న 'అఖండ 2' సినిమా డిసెంబర్ ఫస్ట్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ పాన్ ఇండియా మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అయితే ట్రైలర్ లాంచ్ కోసం చిత్ర బృందం కర్ణాటకలోని చిక్కబల్లాపూర్ కి వెళ్తున్నారు. ట్రైలర్ రిలీజ్ డేట్, టైంను మేకర్స్ ఫిక్స్ చేశారు. చీఫ్ గెస్ట్ ఎవరో వెల్లడించారు. నందమూరి బాలకృష్ణ బాక్సాఫీస్ దగ్గర తాండవం చేయడానికి రెడీ అవుతున్నారు. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'అఖండ 2' సినిమా డిసెంబర్ ఫస్ట్ వీక్ లో థియేటర్లలోకి రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో మేకర్స్ వరుసగా ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీ కావడంతో, దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైలర్ ను లాంచ్ చేయడానికి సిద్ధమయ్యారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. 'అఖండ 2: తాండవం' సినిమాకి సంబంధించి ఇప్పటికే హైదరాబాద్, ముంబై నగరాల్లో ఈవెంట్స్ నిర్వహించారు. ఇప్పుడు చిత్ర యూనిట్ కర్ణాటకు బయలుదేరుతున్నారు. నందమూరి అభిమానులు ఎంతో ఎగ్జైటెడ్ గా ఎదురు చూస్తున్న ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను నవంబర్ 21న నిర్వహించనున్నట్లు మేకర్స్ తెలిపారు. చిక్కబల్లాపూర్ లోని చింతామణి బైపాస్ వేదికగా సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుక గ్రాండ్ గా జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథి ఎవరో వెల్లడించారు. 'అఖండ 2' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు కన్నడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ చీఫ్ గెస్టుగా రానున్నట్లు తెలిపారు. బాలయ్య, శివరాజ్ కుమార్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. గతంలో బాలకృష్ణ నటించిన 'గౌతమీ పుత్ర శాతకర్ణి' మూవీలో శివన్న క్యామియో అప్పీరియన్స్ ఇచ్చారు. ఇప్పుడు అఖండ-2 ఈవెంట్ కు ముఖ్య అతిథిగా రాబోతున్నారు. ఇది ఇద్దరు హీరోల అభిమానులకు ట్రీట్ మాత్రమే కాదు.. కన్నడలో ఈ సినిమాకి కలిసొచ్చే అంశమని చెప్పాలి. బ్లాక్ బస్టర్ 'అఖండ' సీక్వెల్ గా 'అఖండ 2: తాండవం' చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుండగా.. ఆది పినిశెట్టి విలన్ పాత్ర పోషిస్తున్నారు. హర్షాలీ మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని సమర్పిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. డిసెంబర్ 5న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో ఈ చిత్రం విడుదల కానుంది.




## ఉపాసన ఫ్యాక్ట్ చెక్ పోస్ట్ వైరల్

ఇటీవల ఐఐటీ హైదరాబాద్ సదస్సులో మెగా కోడలు ఉపాసన కొణిదెల చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. పెళ్లి, మాతృత్వంపై ఆమె చెప్పిన విషయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జోహో సీఈఓ శ్రీధర్ వెంబుతో సహా పలువురు ప్రముఖులు ఆమె కామెంట్స్ పై స్పందించారు. ఈ నేపథ్యంలో ఉపాసన మరో పోస్ట్ పెట్టారు. తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, మహిళలు కెరీర్, కుటుంబం రెండింటినీ సమతుల్యం చేసుకోవచ్చని, ఎప్పుడు పిల్లల్ని కనాలనేది వారి నిర్ణయమేనని ఆమె స్పష్టం చేశారు. అపోలో సీఎస్ఆర్ వైస్ ఛైర్ పర్సన్, హీరో రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మెగా కోడలు.. పెళ్లికి సంబంధించి, మాతృత్వాన్ని ప్లాన్ చేసుకోవడం గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనిపై నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తుంటే, మరికొందరు మాత్రం విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉపాసన ఎక్స్ లో మరో పోస్ట్ పెట్టారు. "నా పోస్టుపై ఆరోగ్యకర చర్చను లేవనెత్తినందుకు నేను సంతోషిస్తున్నా. మీ గౌరవప్రదమైన ప్రతిస్పందనలకు ధన్యవాదాలు. మీరందరూ మాట్లాడుతున్న ప్రత్యేక హక్కులు/ఒత్తిళ్లపై నా అభిప్రాయాలను నేను వ్యక్తం చేస్తున్నాను. నేను షేర్ చేసిన ఇమేజెస్ చూడటం మర్చిపోవద్దు. సరైన కామెంట్స్ చేయడానికి మీకు సహాయపడే చాలా ముఖ్యమైన వాస్తవాలు ఇందులో ఉన్నాయి. మరింత మంది మహిళలను శ్రామిక శక్తిలోకి తీసుకురావడానికి కలిసి పని చేద్దాం" అంటూ ఉపాసన పోస్ట్ పెట్టారు. 'ఫ్యాక్ట్ చెక్' పేరిట తన పెళ్లి, సంతానానికి సంబంధించిన ప్లాన్స్ ను వెల్లడించారు.



## బాలయ్య కోసం శివన్న..



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో రూపొందుతున్న 'అఖండ 2' సినిమా డిసెంబర్ ఫస్ట్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ పాన్ ఇండియా మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అయితే ట్రైలర్ లాంచ్ కోసం చిత్ర బృందం కర్ణాటకలోని చిక్కబల్లాపూర్ కి వెళ్తున్నారు. ట్రైలర్ రిలీజ్ డేట్, టైంను మేకర్స్ ఫిక్స్ చేశారు. చీఫ్ గెస్ట్ ఎవరో వెల్లడించారు. నందమూరి బాలకృష్ణ బాక్సాఫీస్ దగ్గర తాండవం చేయడానికి రెడీ అవుతున్నారు. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'అఖండ 2' సినిమా డిసెంబర్ ఫస్ట్ వీక్ లో థియేటర్లలోకి రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో మేకర్స్ వరుసగా ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీ కావడంతో, దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైలర్ ను లాంచ్ చేయడానికి సిద్ధమయ్యారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. 'అఖండ 2: తాండవం' సినిమాకి సంబంధించి ఇప్పటికే హైదరాబాద్, ముంబై నగరాల్లో ఈవెంట్స్ నిర్వహించారు. ఇప్పుడు చిత్ర యూనిట్ కర్ణాటకు బయలుదేరుతున్నారు. నందమూరి అభిమానులు ఎంతో ఎగ్జైటెడ్ గా ఎదురు చూస్తున్న ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను నవంబర్ 21న నిర్వహించనున్నట్లు మేకర్స్ తెలిపారు. చిక్కబల్లాపూర్ లోని చింతామణి బైపాస్ వేదికగా సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుక గ్రాండ్ గా జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథి ఎవరో వెల్లడించారు. 'అఖండ 2' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు కన్నడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ చీఫ్ గెస్టుగా



రానున్నట్లు తెలిపారు. బాలయ్య, శివరాజ్ కుమార్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. గతంలో బాలకృష్ణ నటించిన 'గౌతమీ పుత్ర శాతకర్ణి' మూవీలో శివన్న క్యామియో అప్పీరియన్స్ ఇచ్చారు. ఇప్పుడు అఖండ-2 ఈవెంట్ కు ముఖ్య అతిథిగా రాబోతున్నారు. ఇది ఇద్దరు హీరోల అభిమానులకు ట్రీట్ మాత్రమే కాదు.. కన్నడలో ఈ సినిమాకి కలిసొచ్చే అంశమని చెప్పాలి. బ్లాక్ బస్టర్ 'అఖండ' సీక్వెల్ గా 'అఖండ 2: తాండవం' చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుండగా.. ఆది పినిశెట్టి విలన్ పాత్ర పోషిస్తున్నారు. హర్షాలీ మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని సమర్పిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. డిసెంబర్ 5న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో ఈ చిత్రం విడుదల కానుంది.


Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com